నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

ఐమాక్స్ లైటింగ్ ప్రారంభం



నవతెలంగాణ-వర్ని

చందూర్ మండల కేంద్రంలో హైస్కూల్ పాఠశాలలో ఎంపీపీ డి.ఎం.ఎఫ్ నిధులతో ఐమాక్స్ లైట్లను ఎంపీపీ లావణ్య రాంరెడ్డి చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. చందూర్ మండల అభివృద్ధికి మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో ప్యాక్స్ అధ్యక్షులు ప్యారం అశోక్, మాజీ సర్పంచ్ కర్లం సాయరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కొత్తోల్ల సతీష్, ఫ్యాక్స్ డైరెక్టర్ మేడిపల్లి సాయిలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పెంపకంలో అశ్రద్ధ వద్దు



నవతెలంగాణ-రెంజల్

నర్సరీల పెంపకంలో అశ్రద్ధ వద్దని ఎంపీడీవో శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని బోర్గాం, తాడ్‌బిలోలి, మౌలాలితాండ గ్రామాలలో నర్సరీల పెంపకాన్ని ఆయన పరిశీలించారు. వేసవిలో ఎండలు మండిపోతుండడంతో గ్రీన్ నెట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన వారికి ఆదేశాలిచ్చారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో మొక్కలకు నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అయా గ్రామాలలో నర్సరీల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి రజిత, రాజేందర్‌గౌడ్, సుమన్, క్షేత్ర సహాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ బలోపేతంపై చర్చ లేదు

- కానీ అంగన్వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తున్నారు
- సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- సీఐటీయూ జిల్లా కమిటీ డిమాండ్



ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

'ప్రభుత్వం ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి ఎలా బలోపేతం చేయాలనే అంశాలను సమావేశంలో చర్చించడం లేదు. కానీ అంగన్వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తుంది.' అని సీఐటీయూ జిల్లా కమిటీ విమర్శించింది. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా చేశారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, యూనియన్ గౌరవాధ్యక్షులు రమేష్‌బాబు మాట్లాడుతూ.. మార్చి రెండవ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికహారం దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దీని కోసం అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్‌లను దొంగలుగా ఆరోపించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి ఎలా బలోపేతం చేయాలని అంశాలు సమావేశంలో చర్చించడం లేదని విమర్శించారు. 48 సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకున్న చర్యలు సమావేశంలో చర్చించలేదని తెలిపారు. వీటన్నింటినీ పక్కనపెట్టి పేద ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్‌ను అవినీతిపరులు అని ఆరోపించడం అన్యాయమన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణ వెనక్కి తీసుకోవాలన్నారు. గత 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు మిగిలిన సమస్యలతో పాటు వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాలలో పాటు సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు ఒకపూట బడితో పాటు మే నెల అంతా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్‌కు ఇద్దరికీ ఒకేసారి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చామని, సమ్మె అనంతరం ఈ సమస్యపైన పరిశీలించి పరిష్కారం చేస్తామని గత ప్రభుత్వం, మంత్రులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ అంశాలను కొత్త ప్రభుత్వానికి సంబంధిత మంత్రి అధికారులకు అనేక సార్లు తెలియజేశారని వివరించారు. ప్రభుత్వ ఈ సమస్యను పరిష్కరించలేదన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ కుటుంబ సర్వే చేయాలని అధికారులు చెబుతున్నారని, ఆ పనికి ఆటంకంగా ఉన్న అంశాలు పరిశీలించాలని కోరారు. అంగన్వాడి టీచర్లకు సెల్‌ఫోన్లు ఇచ్చి చాలా సంవత్సరాలు అవుతుందని, అవి పనిచేయడం లేదన్నారు. స్టోరేజ్ ఫుల్ అయిందని, కొత్తగా ఏ పని అనుమతించడం లేదని తెలిపారు. 24 గంటలు ఆన్లైన్ పని చిన్న ఫోన్‌లో చేయడం వల్ల కంటి సమస్యలు పెరిగి కండ్లు కనపడకుండా అవుతున్నాయన్నారు. ఆన్లైన్ పని కోసం ఫైవ్ జి డాటా టెక్నాలజీతో కొత్త ట్యాబ్ ఇవ్వాలని, ఆన్లైన్ పనికి వేతనం పెట్టే షరుతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, రెండో పిఆర్సిలో ఐదుశాతం ఐ ఆర్, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్‌గా అప్డేట్ చేస్తామని జీవో ఇస్తామని, సమ్మె కాలపు వేతనాలు, ప్రమాద బీమా, మే నెల సెలవులు, ఆన్లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చూస్తామని మిగిలిన సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వం ఆ హామీ వెంటనే నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు దేవగంగు, స్వర్ణ, చంద్రకళ, మంగాదేవి, వాణి, జ్యోతి, గోదావరి, విజయ, సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

- రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి

నవతెలంగాణ-భిక్కనూర్

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి అన్నారు. మంగళవారం మండలంలోని తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకులు డాక్టర్ కర్క గణేష్ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ హైదరాబాద్ విశ్వవిద్యాలయం, విశ్రాంత కాకతీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వినాయకరెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలో శాస్త్రీయ విధానంపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని, బీజేపీ మనువాద దాడులను తిప్పికొట్టే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చరిత్రలను వక్రీకరిస్తూ కేవలం మనువాద సంస్కృతిని పెంపొందించే దిశగా బిజెపి, ఆర్ఎస్ఎస్ అడుగులు వేస్తుందని, దేశంలో ప్రజలు కలిసికట్టుగా మనువాద విష సంస్కృతిని పారదోలాలని తెలిపారు. యూనివర్సిటీ ద్వారా విద్యార్థుల, యువతల ప్రజల మెదడులను బిజెపి, ఆర్ఎస్ఎస్ వాళ్లు విష సంస్కృతితో వ్యాపింప చేస్తున్నారని దీనిని ప్రజలందరూ పసిగట్టాలన్నారు.



మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి

కార్మికుల నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న రైతుల మీద జరిగిన దాడులకు వ్యతిరేకంగా తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. యావత్తు రాష్ట్ర, దేశవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో ముఖ్యమైన విద్యా కేంద్రాలయాల్లో విద్యార్థులతో ముఖాముఖి చర్చ సమావేశాలు నిర్వహిస్తామని, ప్రగతిశీల విద్యార్థులు, మనువాద సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడే వారందరూ ముందుకు రావాల్సిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్.నాగేశ్వర్‌రావు, ఎ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్ రెహమాన్, పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-రెంజల్

ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండల కేంద్రానికి చెందిన గోర్ల లక్ష్మి (53) గత ఐదు సంవత్సరాల కిందట అప్పుచేసి ఇంటి నిర్మాణం చేపట్టారు. కాగా పది లక్షల రూపాయల వరకు బాకీ అయ్యింది. ఈ విషయమై కుటుంబ సభ్యులతో ఘర్షణ జరిగింది. ఆమె గదిలోకి వెళ్లి.. తలుపులు పెట్టుకుని బయటకు రాలేదు. తెల్లవారుజామున ఎనిమిది గంటలకు వెళ్లి చూడగా ఆమె ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉంది. భర్త భూమయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భూ సాధన సభకు తరలిరావాలి

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే భూ సాధన సభకు పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా కార్యదర్శి నరసింహులు తెలిపారు. భూ సాధన సభకు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు, రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ విచ్చేస్తున్నారని భూ సాధన సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

యువతి అదృశ్యం



నవతెలంగాణ-కామారెడ్డి

యువతి అదృశ్యమైన కామారెడ్డి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. కామారెడ్డి ఎన్జీవోఎస్ కాలనీకి చెందిన శృతి (20) అనే యువతి కాలేజీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో ఆమె తండ్రి పెట్టిగాడి విజయ్ కుమార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. యువతి ఆచూకీ తెలిస్తే పోలీస్ స్టేషన్ 8712686145 నెంబర్ ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

పేదరికంలోని ప్రతిభావంతులకు చేయూతనివ్వడమే నా ధ్యేయం

- ఐలవ్ మై విలేజ్ ఫౌండర్ నాగేంద్ర

నవతెలంగాణ-బోధన్

పేదరికంలో ఉండి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రతిభావంతులకు చేయూతనివ్వడమే ఐలవ్ మై విలేజ్ స్వచ్ఛంద సంస్థ లక్ష్యమని ఐలవ్ మై విలేజ్ ఫౌండర్ నాగేంద్ర అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాకాసిపేట్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను పుట్టిన ప్రదేశానికి కృతజ్ఞత భావంతో ఏదైనా చేయాలనే సంకల్పంతో ఐలవ్ మై విలేజ్ స్వచ్ఛంద సంస్థ స్థాపించి నిరుపేద విద్యార్థులకు, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు పాటుపడుతున్నట్లు తెలిపారు. పేదవారి పరిస్థితి చూసి జాలి చూపడం కన్నా వారిని చేతనందించి గొప్ప వారిగా తయారు చేయడం తన లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన మౌలిక సౌకర్యాలు, కంప్యూటర్ విద్య, ఆంగ్ల విద్య అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ ముందుంటానని తన సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేటి కాలంలో ఆంగ్లం అనేది లైఫ్ స్కిల్ అని దానిని ప్రతి విద్యార్థి సులభంగా నేర్చుకోవడానికి స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఏర్పాటు చేస్తానన్నారు. అనంతరం ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంఈఓ నాగనాథ్ మాట్లాడుతూ నేటి కాలంలో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, నిరుపేద విద్యార్థుల అభివృద్ధికి చేయూత అందించడానికి నాగేంద్ర లాంటి వ్యక్తుల సహకారం ఎంతైనా అవసరం ఉందని వారి సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నాగయ్య, హెచ్‌ఎం బాలచంద్రం, ఐలవ్ మై విలేజ్ సంస్థ ప్రతినిధి ప్రభావతి, లయన్స్ క్లబ్ శక్కర్‌నగర్ అధ్యక్షులు జ్యోతిరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

100శాతం పన్నులు వసూలు చేయాలి

- ఎంపీడీవో శంకర్

నవతెలంగాణ-రెంజల్

100శాతం పన్నులు వసూలు చేయాలని ఎంపీడీవో శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని బోర్గం, తాడ్‌బిలోలి, మౌలాలి తాండ గ్రామ పంచాయతీలలో రికార్డులను వారు పరిశీలించారు. కార్యదర్శులు ప్రతిరోజు ఇంటి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుధ్య పనులపై అశ్రద్ధ చేయవద్దని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, రాఘవేందర్‌గౌడ్, సుమన్, రజిత తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరులో వివక్ష

- మెజారిటీ ఇచ్చిన గ్రామాలకే నిధులు..?

నవతెలంగాణ-రామారెడ్డి

ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తరువాత అందరూ కలిసి అభివృద్ధి కోసం పాటుపడుదామని సభలు, సమావేశాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు మైకులముందు ఊదరగొడుతుంటారు. కానీ క్షేత్రస్థాయిలో దానికి భిన్నంగా ఉంది. కామారెడ్డి నియోజకవర్గం, రామారెడ్డి మండలంలోని గ్రామాల్లో నిధుల మంజూరు చూస్తుంటే కొట్టొచ్చినట్టు వివక్ష కనిపిస్తోంది.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఇచ్చిన అన్నారం గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ.20లక్షలు, జగదాంబ తండాకు రూ.10 లక్షలు, స్కూల్ తండాకు రూ.10లక్షలు, బట్టు తాండకు రూ.10లక్షలు, సున్నపు రాళ్ల తండాకు రూ.10లక్షలు కేటాయించి, బీజేపీకి మెజారిటీ ఇచ్చిన గ్రామాలైన మద్దికుంట, రెడ్డిపేటకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజాప్రతినిధులు ఇకనైనా నిధుల కేటాయింపులో వివక్షను చూపకుండా ప్రతి గ్రామానికి అవసరాన్ని బట్టి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సేవాలాల్ మార్గం గిరిజనుల జాతికి ఆదర్శం

- బానిస బతుకుల నుంచి విముక్తి చేసిన మహనీయుడు
- సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

గిరిజనులకు, లంబాడీలకు సేవాలాల్ చూపిన మార్గం ఆదర్శం, స్ఫూర్తిదాయకం కావాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేకంగా నిర్వహించిన భోగ్ బండారు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మార్గంలో నడుస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథకంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ నడుం



జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

బిగించాలని అన్నారు. సంచార జాతులుగా తిరుగుతూ పాలకులకు బానిసలుగా వెట్టి చాకిరికి గురైన లంబాడీలను ఐక్యం చేయడంలో సేవాలాల్ చేసిన కృషి అనితర సాధ్యమన్నారు. సంచార జీవనానికి స్వస్తి పలికేలా తండాలను నివాసాలుగా ఏర్పాటు చేసుకొని బానిస బతుకులకు విముక్తి కల్పించిన మహా నేత సేవాలాల్ అని కొనియాడారు. మూఢనమ్మకాలు, అజ్ఞానం మద్యపానంపై చైతన్య పరుస్తూ లంబాడి జాతికి యుగ పురుషుడిగా ఆరాధ్యదైవంగా వెలుగొందాడని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భక్తి మార్గంలో పయనించాలన్నారు. తండాలలో సీసీ రోడ్డు, విద్యుత్, తాగునీరు, ఎలా ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎల్లారెడ్డి గిరిజన బాలిక సంక్షేమ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.9లక్షల90వేల మంజూరు చేశారు. బంజారుల అభివృద్ధితో పాటు, అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మన్నే ప్రభాకర్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బద్యానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పవర్ యశ్వంత్‌రావు, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వివిధ మండలాల బంజారా సంఘం అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి ధర పైపైకి..

- పెరుగుతున్న తెల్ల బంగారం పంట ధర
- మద్నూర్ మార్కెట్‌లో పత్తి క్వింటాకు రూ.7800
- సీజన్ చివరిలో ధర పెరగడంపై రైతుల్లో ఆందోళన

నవతెలంగాణ-మద్నూర్



పత్తి ధరలు పెరుగుతోంది. మద్నూర్ మార్కెట్‌లో మంగళవారం పత్తి ధర క్వింటాకు రూ.7800 ధర పలికింది. పత్తి పంట సీజన్ ప్రస్తుతం ముగుస్తోంది. సుమారు 90శాతం రైతులు పత్తి పంటను మార్కెట్‌లో విక్రయించారు. కేవలం అక్కడక్కడ అంటే సుమారు 10 శాతం పత్తి పంట మాత్రమే రైతుల వద్ద ఉంది. అయితే సీజన్ చివరిలో ధర పెరగడంతో పంటను ముందు విక్రయించిన రైతులు లబోదిబోమంటున్నారు. అసలే వాతవరణంతో పాటు ఇతర తెగుళ్లతో నష్టపోయిన రైతులకు పంట చేతికొచ్చిన మొదట్లో ధర తక్కువగా ఉంటడం.. ఆందోళన కలిగించిన విషయం. అయితే ప్రస్తుతం ధర పెరగడంతో పంట విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న రైతులు పంటను మార్కెట్‌లో విక్రయిస్తే మంచి ధర పొందే అవకాశం ఉంది.

అధికారులు అందుబాటులో ఉండాలి

- ప్రతి గ్రామలలో సమస్యలు లేకుండా చూడాలి
- జడ్పీటిసి భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ ఉమా శ్రీరాములు

నవతెలంగాణ-వర్ని(మోస్రా)

అధికారుల ప్రత్యేక పాలనలో భాగంగా గ్రామాలలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ముందుకు సాగేలా చూడాలని మండల జడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మోస్రా మండల కేంద్రంలోని మండల సర్వసభ్య సమావేశాన్ని రైతు వేదికలో ఎంపీపీ పిట్ల ఉమా అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలుశాఖల అధికారులు హాజరు కావడంతో ప్రతిశాఖకు సంబంధించిన అధికారులు వారు చేపట్టే పనులను తెలిపారు. జడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ పిట్ల ఉమా అధికారుల పనితీరును బట్టి ఆసంతృప్తి వ్యక్తం చేశారు. పలు గ్రామాలలో ఆగిన పనులను, రావలసిన బిల్లులను త్వరగా వచ్చేలా ఎంబిలు చేసి మాజీ సర్పంచ్‌లకు సహకరించాలని తెలిపారు. గ్రామాల్లో ఏయే పనులు కొనసాగుతున్నాయో వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉచిత విద్యుత్ అందరికీ అందుతుందా లేదా అని విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఈ ఏడాది పదో తరగతిలో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని ఎంఈఓ శాంతికుమారిని కోరారు. అధికారిగా కొనసాగుతున్న వారు పనులను కొనసాగించాలని, పాత పనులకు సంబంధించినవి ఆగకుండా చూడాలని అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలు శాఖ అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్య రోజువారి కూలీ ఎంత అనేది ఏపిఓను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీరాములు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కాంగ్రెస్ మండలాధ్యక్షుని నియామకంపై కార్యకర్తల పెదవి విరుపు..?

నవతెలంగాణ-రామారెడ్డి

రామారెడ్డి కాంగ్రెస్ మండలాధ్యక్షునిగా శీలసాగర్‌ను నియమిస్తూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్‌మోహన్‌రావును సన్మానిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో హల్‌చల్ అయ్యాయి. ఇది చూసిన కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు. ఎవరికి తెలియకుండా కష్టపడి పనిచేసి, జెండాలు మోసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే.. ఎవరి అభిప్రాయాలు తీసుకోకుండా కాంగ్రెస్ మండలాధ్యక్షుడిని నియమించడం సరైనది కాదని ఆ నాయకులు అంటున్నారు. కామారెడ్డి నియోజకవర్గ రామారెడ్డి మండల గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఏకంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడి నియామకంపై మంగళవారం విలేకరుల సమావేశం ఉందని ప్రెస్‌కు సమాచారమిచ్చి వెనుకకు తగ్గడంపై అంతర్యం ఏంటని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఆమోదయోగ్యమైన వ్యక్తిని, కార్యకర్తలను, నాయకులను కలుపుకొని కార్యక్రమాలను నిర్వహించే వ్యక్తిని మండలాధ్యక్షునిగా నియమించాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

ఏ సమయంలోనైనా.. ఏ పాఠశాలనైనా తనిఖీ చేస్తా

- ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి
- ఎక్కడ తప్పు కనిపించినా సహించేది లేదు
- పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, తాను ఏ సమయంలోనైనా ఏ పాఠశాలనైనా తనిఖీ చేస్తానని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాఠశాల విద్యశాఖ అధికారులతో (డీఈఓ, ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, నోడల్ అధికారుల) సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అన్నారు. ప్రైవేటు విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ఏ క్షణంలోనైనా ఏ పాఠశాలనైన తనిఖీ చేస్తానని, ఎక్కడ తప్పు కనిపించినా సహించేది లేదనీ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

ఎయిర్ పోర్ట్‌లతో సమానంగా అభివృద్ధి చెందుతున్న రైల్వే..

భారతీయ రైల్వే ఆధునీకరణ కార్యక్రమంలో భాగంగా ఓఎస్ఓపి (వన్ రైల్వేస్టేషన్ - వన్ ప్రొడక్ట్) రూ.85,000 వేల కోట్లకు పైగా విలువైన రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా మంగళవారం శంకుస్థాపన సందర్భంగా కామారెడ్డిలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నరేంద్రమోదీ పాలనలో ఎయిర్‌పోర్ట్‌లతో సమానంగా రైల్వే వ్యవస్థ అభివృద్ధి చెందుతుందన్నారు.

డిచ్‌పల్లిలో గూడ్స్‌షెడ్డును జాతికి అంకితం చేసిన ప్రధాని

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లిలో నిర్మించిన గూడ్స్ షెడ్డును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి జాతికి అంకితం చేశారు.



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే

అభివృద్ధిని చూడండి : ఎమ్మెల్యే

బీజేపీ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రధాని నరేంద్రమోదీని మూడోసారి ప్రధాని చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ గుప్తా పిలుపునిచ్చారు. మంగళవారం డిచ్‌పల్లిలో రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన గూడ్స్ షెడ్డు, హమాలీ గది, ఇతర పనులను ప్రధాని నరేంద్ర మోడీ మర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు గద్దె భూమన్న, బిజెపి మండల అధ్యక్షులు వెంకటరమణ, చంద్రశాంత్, రామకృష్ణ, లక్ష్మన్, నాయకులు, కార్యకర్తలు, ఘన్పూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, రైల్వే అసిస్టెంట్ డివిజన్ మెకానికల్ ఇంజనీర్ రాజు, గూడ్స్ షెడ్డు ఇన్చార్జి రవీందర్, స్టేషన్ మాస్టర్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు

ట్రాఫిక్ సిగ్నల్స్‌కు మరమ్మతులు


సిగ్నల్‌ను రిపేర్ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నగరంలోని కంటేశ్వర్ బైపాస్ వద్ద గల ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేయనందున, ట్రాఫిక్ సిగ్నల్‌కు సంబంధించిన టెక్నీషియన్లు రిపేర్ చేయుచున్నారు. నగరంలోని వాహనదారులకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించే విధంగా ఉండటానికి ట్రాఫిక్ సిగ్నల్స్‌ని రిపేర్ చేయిస్తున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మొదటి అదనపు మెజిస్ట్రేట్ వెల్లడి



నవతెలంగాణ-కంఠేశ్వర్

మహిళలు మగవారితో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని నిజామాబాద్ మొదటి అదనపు మేజిస్ట్రేటు ఖుష్బు ఉపాధ్యాయ అన్నారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో మహిళా పోలీస్ సిబ్బందితో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మొదటి అదనపు మేజిస్ట్రేటు మాట్లాడుతూ.. మహిళలు మనోధైర్యాన్ని కోల్పోకుండా అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రతీ మహిళ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసు కోవాలని, లక్ష్యసాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని అన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగినవార్, మాట్లాడుతూ.. మహిళలు స్వేచ్ఛగా జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేశారు. పోలీస్ సిబ్బంది, హెూమ్ గార్డ్సు సిబ్బంది కళా బృందం పాల్గొన్నారు.

ఇండ్లస్థలాల సమస్యలను పరిష్కరించాలి

- ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌కు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇల్లు ఇళ్ల స్థలాలు సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ని ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షులు ధ్యారంగుల కృష్ణ మాట్లాడుతూ.. స్థిర నివాసం ఏర్పరచుకొని ఉంటున్న కాలనీలో కరెంటు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, కరెంటు స్తంభాలను మంజూరు చేసి, ప్రతి ఇంటికి కరెంటు మీటర్లు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల వేధింపులు అరికట్టి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ , ఇండ్లు ఇళ్ల స్థలాల సాధన కమిటీ నాయకులు శ్రీధర్, గంగాధర్, రామచందర్, మునవర్, స్వప్న, లతా, లావణ్య, రహమత్, భాస్కర్, నాగలక్ష్మి, షబానా సునీత, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్‌గా హరోన్ ఖాన్



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ గా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 13వ డివిజన్ కార్పొరేటర్ హరోన్ ఖాన్ ఎం పికయ్యారు. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల పలు కార్పొరేషన్‌లకు కొత్త పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా నిజామాబాద్ నగరానికి చెందిన కార్పొరేటర్ హరోన్ ఖాన్ (పిసిబీ) పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్‌గా నియమించారు. తన నియమ కానికి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీకి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లకు ప్రతి ఒక్కరికి హరోన్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. నగరంలోని 13వ డివిజన్ నుంచి గడిచిన ఎన్నికల్లో ఎంఐఎం తరపున కార్పొరేటర్‌గా గెలిచారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మొదటి కార్పొరేటర్ కావడంతో హరోన్ ఖాన్ కు కాంగ్రెస్ సముచిత స్థానం కల్పించిందని 13వ డివిజన్ నాయకులు ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

మత్స్యకారులు ప్రమాద బీమాకు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మత్స్యకారులు ప్రమాద బీమా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి జీ.రాజనర్సయ్య మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. జిల్లాలో గల మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, మత్స్యకారులు ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహకారంతో సాముహిక ప్రమాధ బీమా పథకం (జీఏఐఎస్) వర్తిస్తుందని పేర్కొన్నారు. మత్సకారులందరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు అనుకొని సంఘటనలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల నామినీలకు 5 లక్షల రూపాయలు, ప్రమాదవశాత్తు శాశ్వతంగా వైకల్యం కలిగిన మత్స్యకారుల నామినీలకు 2.5 లక్షల రూపాయలు, ప్రమాదవశాత్తు ఆసుపత్రిలో చేరిన మత్స్యకారులకు 25 వేల రూపాయలు ఇన్సురెన్స్ ద్వారా లభిస్తుందని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ కార్యాలయం నిజామాబాద్‌లో తమ పేర్లు ఆన్లైన్ నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అందుకు సభ్యులు, నామినిల ఆధార్ కార్డు, ఇద్దరి బ్యాంక్ అక్కౌంట్లు, ఫోన్ నెంబర్ల దస్తావేజులు అందజేయాలని తెలిపారు.

భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కామ్రేడ్ భగత్ సింగ్ 93 వ వర్ధంతి సభలను ఈ నెల 15 నుండి 31 వరకు జరపాలని పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్ పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ అకునురి మురళి, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్స్ చేతుల మీదుగా భగత్ సింగ్ వర్ధంతి సభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ నేడు దేశంలో ఫాసిజం పెరిగిపోయిందని, విద్యను మొత్తం కాషాయీకరించాలనే నేపథ్యంలో నూతన విద్యా విధానం 2020 తీసుకువచ్చారని తెలిపారు. దేశంలో నిరుద్యోగ పెరిగిపోయిందని , మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీ నెరవేరలేదని అన్నారు. ప్రశ్నించే గొంతులపై ఉప చట్టాలను ప్రయోగిస్తున్నారని, ఎన్నికల నేపథ్యంలో నేడు సిఎఎ తీసుకువచ్చారని, మోడీ మతోన్మాద వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో పోరాటం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు ప్రిన్స్ , యూనివర్సిటీ నాయకులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ రైతు, కార్మిక విధానాలను వీడనాడాలి

- 14 ఢిల్లీ పిలుపును జయప్రదం చేయండి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి, రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన ఒప్పందాన్ని వెంటనే డిమాండ్లను అమలు చేయాలని మార్చ్ 14న చలో ఢిల్లీ పిలుపును జయప్రదం చేయాలని ఐఎఫ్టీయు నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూమన్న, దాసు కార్మికులకు పిలుపునిచ్చారు. ఐఎఫ్టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులకు మరణ శాసనం మోడీ సర్కార్ రాసిందని వారన్నారు. రైతన్న చేతిలో ఉన్న భూమిని కార్పొరేట్ అధిపతులు ఆదాని, అంబానీలకు అప్పజెప్పే కుట్రలు మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల వాగ్దానాలు విస్మరించి, స్వదేశీ పరిశ్రమలను దెబ్బతీస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తున్న మోడీ తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు. రైతు కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో కార్మికుల కోపాగ్నికి మోడీ సర్కార్ మూల్యం చెల్లించక తప్పదని వారు గుర్తు చేశారు. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, కాల్పుల్లో మరణించిన రైతులకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో ఐఎఫ్టియూ జిల్లా సహాయ కార్యదర్శి జెపి గంగాధర్, నాయకులు సూర్య శివాజీ, జెల్ల మురళి, సాయిబాబా, కాజా, జేపీ గంగాధర్, పోశెట్టి, భారతి, మోహన్, రాజు, సుధాకర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గృహ జ్యోతి స్కీమ్‌కోసం దరఖాస్తు చేసుకోవాలి

- ఎంపీడీవో

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గృహ జ్యోతి స్కీము వర్తించని వారు ఎంపీడీవో ఆఫీస్ దరఖాస్తు చేసుకోవాలని జక్రాన్‌పల్లి ట్రాన్స్కో ఏఈ ప్రసాద్ రావు తెలిపారు. ప్రజాపాలనలో గృహ జ్యోతి స్కీము వర్తించని వారు తిరిగి మళ్లీ సోమవారం ఎంపిడిఓ ఆఫీసు నందు దరఖాస్తు చేసుకున్నారన్నారు. దీంతో వినియోగదారునికి లక్ష్మాపూర్ గ్రామంలో మంగళవారం జీరో బిల్ ఇవ్వడం జరిగిందని ఏఈ తెలిపారు. ఆయన వెంట లక్ష్మాపూర్ జూనియర్ లైన్మెన్లు శివ, ఉత్తేజ్ పాల్గొన్నారు.

కార్పొరేట్ ప్రయోజనాల కోసమే నూతన విద్యావిధానం

- మతతత్వ, విద్వేష విధానాలపై ఉద్యమించాలి
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి
- విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కార్పొరేట్ ప్రయోజనాల కోసమే నూతన జాతీయ విద్యా విధానం-2020 భారతదేశంలో అమలుకు పూనుకుంటున్నారని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. మంగళవారం విద్యార్థుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజ్ సెమినార్ హాల్‌లో తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పున్నయ్య అధ్యక్షతన నూతన విద్యావిధానం, ప్రైవేటీకరణ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలోని విద్యార్థుల విద్యా ప్రయోజనాలకి విరుద్ధంగా విదేశీ, కార్పొరేట్ ప్రయోజనాల కోసమే నూతన విద్యా విధానం తీసుకొచ్చారని అన్నారు. పార్లమెంట్‌లో ఎటువంటి చర్చ లేకుండానే దేశవ్యాప్తంగా నూతన విద్యా విధానం అమలులోకి రావడం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగివున్నాయో తేటతెల్లం అవుతుందని అన్నారు. ఈ విధానం ద్వారా దేశంలో విదేశీ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసి తద్వారా ప్రభుత్వ యూనివర్సిటీలను దివాళా తీసే చర్యలు చేపడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 10, జిడిపి లో 6శాతం కేటాయించకుండా ఎన్ని నూతన విద్యా సంస్కరణలు, విధానాలు తీసుకొచ్చిన అవి దేశీయ విద్యార్థి ప్రయోజనాలకి విరుద్ధమేనని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం విద్యా రంగాన్ని తమ రాజకీయ పార్టీ యొక్క భావజాలం వ్యాప్తి చేయడానికి కుట్ర చేస్తుందని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం విద్యా రంగంలో తీసుకొస్తున్న మతతత్వ, విద్వేష విధానాలకు వ్యతిరేకంగా యువత, విద్యార్థి లోకం పెద్దఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశీయ విద్యను కార్పొరేట్ పరం చేస్తున్న మోదీ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ కాకతీయ యూనివర్సిటీ వినాయక రెడ్డి, ప్రొఫెసర్ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం కే లక్ష్మీ నారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు, కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దత్త హరి, డాక్టర్. సిహెచ్ శ్రీనివాస్, పిడిఎస్‌యూ యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్ రెహమాన్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్ రాచకొండ విగ్నేష్, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఆర్ గౌతమ్ కుమార్, ఎం. నరేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, జన్నారపు రాజేశ్వర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజలి, రఘురాం, ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ కార్యదర్శి లావిశెట్టి ప్రసాద్,బివిఎం నేత విఠల్, విద్యార్థిసంఘాల యూనివర్సిటీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్నా పలువురు వక్తలు

ఫుట్ ఓవర్‌బ్రిడ్జి, రైల్వే అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మించాలి

- ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలి
- రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ పాసింగ్ బిడ్జ్, ఎక్స్ ప్రెస్ రైళ్లు అజంతా, దేవగిరి, ఫాస్ట్ పాసింజర్ ఆపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రైల్వే జనరల్ మేనేజర్‌కు ఘనపూర్ గ్రామభివృద్ధి కమిటీ, యూవజన సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు వాసరి సాయినాథ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ డిచ్ పల్లి రైల్వే స్టేషన్‌కు ఒక వైపు అనేక గ్రామాలు, కాలేజీలు, స్కూల్స్, ప్రభుత్వ కార్యాలయాలు, పోస్టాఫీస్ ఉన్నాయని తెలిపారు. అలాగే ఇక్కడ ఉన్న గ్రామాల ప్రజలు నిత్యావసర వస్తువులు కొనాలన్న, వేరే గ్రామాలకు వెళ్లాలన్న, ఈ రైల్వే పట్టాలు దాటి వెళ్ళాక తప్పని పరిస్థితి ఉందని వారన్నారు. కానీ ఇక్కడ గూడ్స్ రైళ్లు, మాములు రైళ్లు ఆగడం వల్ల ట్రైన్ కింద నుండి దాటాల్సిన పరిస్థితి వస్తుందని, దీనివల్ల చాలా మందికి తలలు పగిలిన సందర్భాలు ఉన్నాయని, ప్రమాదాలు చోటు చేసుకున్నాయని విన్నవించారు. ఇక్కడ ఫుట్ ఓవర్ బిడ్జ్, అండర్ పాసింగ్ బిడ్జ్ అత్యవసరం, అలాగే ఇక్కడి ప్రజలు వెళ్లాలంటే నిజామాబాద్ వెళ్లి రైలు ఎక్కి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. అధికారులు స్పందించి

డిచ్ పల్లి రైల్వే స్టేషన్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు అజంతా, దేవగిరి, ప్యాసింజర్, స్పెషల్, రైళ్ళు ఆపితే ఇక్కడి ప్రజలకు, తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ల కు, తెలంగాణ రాష్ట్ర ఎడవ పోలీస్ బెటాలియన్ సిబ్బందికి, విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని వారన్నారు. కార్యక్రమంలో ఘనపూర్ గ్రామభివృద్ధి కమిటీ, గణేష్ రెడ్డి, తేజ, విజయ్, ఎంపిటిసి కుర్రి సవిత రామకృష్ణ, యువకులు సాయినాథ్, హరీష్, లింబాద్రి, శ్రీను, చిరంజీవి, సాయిలు, చంద్రకాంత్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రాన్ని అందజేస్తున్న సంఘం నాయకులు

మహిళల హక్కులు, సమస్యలపై ఐద్వా నిరంతర పోరాటాలు

- ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐద్వా జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని సంఘం కార్యాలయంవద్ద ఐద్వా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత, జిల్లా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ.. 1980లో మోటూరి ఉదయం ఆధ్వర్యంలో ఆంధ్ర మహిళా సంఘంగా ఏర్పడిందన్నారు. 1981లో ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసుకొని దేశవ్యాప్తంగా ఒకటే పేరు ఉండాలని ఉద్దేశించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘంగా ఏర్పడి ఒదన్నారు. మహిళలకు రక్షణగా మహిళ హక్కుల సాధనకు, మహిళలపై జరుగుతున్న దాడులకు, హింసకు హత్యలకు, హత్యాచారాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతూ మహిళలకు రక్షణగా నిలుస్తుందని తెలిపారు. బిల్కిస్ భానో కేసులో నిందితులకు ప్రధాని బెయిల్ఇప్పించి సన్మానాలు చేయించారన్నారు. విడుదల చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మళ్లీ పిటిషన్ వేసి సుప్రీంకోర్టుకూడా ఆలోచించే విధంగా ఐద్వా ఆలిండియా నాయకురాలు సుభాషిని ఆలీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి దోషులను జైలుకు పంపే వరకు పోరాడిన చరిత్ర ఐద్వాకు ఉందని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఘటనపై హత్రాస్ లో జరిగిన ఘటనపై కానీ ఇలా దేశ నలుమూలల ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగిన ఐద్వా వారికి అండగా ఉంటుందని వారు అన్నారు. కార్యక్రమంలో నగర నాయకులు శ్రీదేవి, సంతోషి, శ్రావ్య, స్వప్న, విమల భాయ్, శారదా, కళ, రేఖ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు సుజాత

అటవీ సంపదను కాపాడుకుందాం

- రేంజ్ అధికారి రవి మోహన్ భట్


మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అడవికి నిప్పు పర్యావరణానికి పెను ముప్పుగా మారుతుందని, అడవి లో ఉన్న సంపదను కాపాడుకుందామని, కొందరు అడవికి నిప్పు పెడ్తున్నారని, ఇది సమంజసం కాదని ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ అన్నారు. మంగళవారం ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని ధర్పల్లి సెక్షన్‌లోని మద్దుల్ అటవీ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రేంజ్ అధికారి రవి మోహన్ భట్ మాట్లాడుతూ అడవిలో ఉండే జంతువులకు ఎలాంటి హాని కలిగించ వద్దని, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, మొరం తరలించిన, అటవీ భూములను అక్రమంగా చదును చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎండాకలంలో కొందరు బీడీ అకు కోసం అగ్గి పెడ్తున్నరని, ఇలా చేయడం వల్ల అటవీ సంపదను నాశనం చేసిన వారౌతామని అన్నారు. చెట్లను నరకడం వంటివి చేయవద్దని సూచించారు. ఇందల్‌వాయి రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో 20 నుంచి 30 వరకు చిరుతపులు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అడవిలోకి వెళ్లవద్దని తెలిపారు. కార్యక్రమం లో డిప్యూటీ రేంజ్ అధికారి అసిఫోద్దిన్, ఎం. శ్రీనివాస్, సెక్షన్ అధికారి బాపు రావు ,ఆనంద్, సురేందర్, బిట్ అధికారులు,స్ట్ర యికింగ్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు ఆటలు చాలా ముఖ్యం : ఎమ్మెల్యే


లిబర్టీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న ఎమ్మెల్యే, సూపరింటెండెంట్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలు కూడా చాలా ముఖ్యమైనవని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. నిజామాబాద్ నగరంలోని ఎన్జీవోఎస్ ప్రాంతంలోగల లిబర్టీ స్కూల్‌లో సోమవారం సాయంత్రం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) సూపరిండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ హాజరయ్యారు. విద్యార్థులతోపాటు తల్లిదండ్రులకు కూడా ఆటలు నిర్వహించి, వారికి బహుమతి ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలు కూడా చాలా ముఖ్యమైనవని అన్నారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందుగా ఉన్నాయని, విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి ప్రతిభా పురస్కారాలు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. డాక్టర్ ప్రతిమరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో చేసిన సేవలను గుర్తించి అర్బన్ ఎమ్మెల్యే ఫోన్ చేసి కిసాన్, ఆకృతి లలో నీకు నచ్చిన ఓ మంచి చీరను తీసుకెళ్లండి అని చెప్పడం నాకు చాలా గర్వంగా ఉందని ఆమె గుర్తు చేశారు. కార్యక్రమంలో లిబర్టీ హై స్కూల్ కరస్పాండెంట్ గోవర్ధన్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని ఉపాధ్యాయులు వెలికి తీసి వారిలో ఉన్న నైపుణ్యతను బయటపెట్టడంలో ముందుంటున్నారని తెలిపారు. పాధ్యాయులు నృత్యాలు, సాంస్కృతి కార్యక్రమం నేర్పించారని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ నిచ్చెంగ్ కృష్ణ లత తదితరులు పాల్గొన్నారు.

నేడు పెన్షనర్ల కుటుంబ సమ్మేళనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ ఆధ్వర్యంలో మార్చి 13 బుధవారం ఉదయం 11 గంటలకు పెన్షనర్ల కుటుంబ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో


పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అమీర్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి స్వయంగా హాజరు తీసుకున్నారు.ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్నందున పని ప్రదేశంలో కూలీలు సేద తీరేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ఎండల బారిన పడకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. కొలతల ప్రకారం పని వివరాలను పక్కాగా రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. కూలి డబ్బులు సక్రమంగా బ్యాంకు ఖాతాలో పడుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కూలీలకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్, మెట్లు, తదితరులు ఉన్నారు.

సదస్సుకు తరలి వెళ్ళిన మహిళలు


సదస్సుకు వెళ్తున్న మహిళలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో మంగళవారం నిర్వహించి రాష్ట్ర మహిళా సదస్సుకు మండలంలోని ఆయా గ్రామాల నుండి మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు బయలుదేరిన మహిళల బస్సులను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సుంకేట రవి మాట్లాడుతూ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ, పట్టణ మహిళా ఆర్థిక, సామాజిక అభ్యున్నతికై మహిళా శక్తి పేరుతో పథకాన్ని ప్రారంభిస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీల్లో పలు హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. మిగతావి ప్రభుత్వం నెరవేర్చి చూపుతుందన్నారు. ప్రతిపక్షాలు ఆరు గ్యారంటీల అమలుపై విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బుజ్జి మల్లయ్య, కిసాన్ కేత్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగల ప్రవీణ్, తెడ్డు రమేష్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
కామారెడ్డి
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

నవతెలంగాణ-జుక్కల్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను జుక్కల్ ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానిక చెందిన నాగ్‌గొండ తన ఫోన్‌ను మార్చి 3వ తేదీన పోగొట్టుకున్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సీఈఐఆర్ ద్వారా ఫోన్‌ను రికవరీ చేశారు.



ఫోన్‌ను అందజేస్తున్న ఎస్సై

ఉచిత విద్యుత్ అమలు

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో విద్యుత్ బిల్లు గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు మీటర్ రీడింగ్ ఉన్న వారు ఒక రూపాయి లేకుండా విద్యుత్ బిల్లు రావటంపై పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నీరడి కృష్ణ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేయటం అభినందనీయమని వివరించారు.



జీరో విద్యుత్ బిల్లు అంజేత

నిర్దిష్టమైన ప్రణాళికలతో పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్

నవతెలంగాణ-కామారెడ్డి

పదవ తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ప్రశాంతంగా రాయడానికి భరోసా కల్పించాలని, నిర్దిష్టమైన ప్రణాళికలతో పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌కు తావులేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణపై మంగళవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 11,962 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకోసం 62 కేంద్రాలు ఏర్పాటు చేసి సి.సి.కెమెరా నిఘాలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వంద శాతం డ్యూయల్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎటువంటి మాల్‌ప్రాక్టీస్, కాపీయింగ్‌కు తావివ్వకుండా చూసేలా ఇన్విజిలేటర్లకు తగు ఆదేశాలివ్వాలని చీఫ్ సూపరింటెండెంట్లకు, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. విద్యార్థులు హాల్‌టికెట్, పరీక్ష ప్యాడ్‌తో పరీక్షా సమయాణానికి ఒక గంట ముందుగా చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబడరని స్పష్టం చేశారు. పరీక్షా హాల్‌లోకి ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతించబడవని కూడా స్పష్టం చేశారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ కేంద్రాలు మూసి వేయించాలని, జవాబు పత్రాలను పకడ్బందీగా తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డీఈఓ రాజు, పరీక్షల సహాయ కమిషనర్ లింగం, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిరా, డిఎంఅండ్‌హెచ్ఓ లక్ష్మణ్‌సింగ్, పోలీసు, రెవిన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



సెల్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

పోలింగ్ బూత్‌లలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి



పోలింగ్ బూత్‌లను తనిఖీ చేస్తున్న ఎంపిడివో

నవతెలంగాణ-జుక్కల్

పోలింగ్ బూత్‌లలో అన్నీ సౌకర్యాలు ఓటర్లకు కల్పించాలని జుక్కల్ ఎంపిడివో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని పడంపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించే సదుపాయాలైన మరుగుదొడ్లు, మూత్రశాలల భవనాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం మెనూప్రకారం పెట్టాలని, ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారని, విధులకు ఎంతమంది హాజరయ్యారని ఉపాధ్యాయుడు ఉమాకాంత్, కవితను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికలలో భాగంగా ముందస్తుగా పోలింగ్ బూత్‌లను పరిశీలించి నివేదికలను జిల్లా అధికారులకు పంపిస్తామని తెలిపారు. ఎంపిడివోతో పాటు జీపీ కార్యదర్శి మీరేవార్ గంగాధర్, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు ఉమాకాంత్, కవిత తదితరులున్నారు.

కేనాల్ పరిసర గ్రామాలకు సూచనలివ్వండి

- ఆర్డీవో ఆదేశం

నవతెలంగాణ-వర్ని

నిజాంసాగర్ కాలువ ద్వారా నీటి విడుదల సమయంలో కాలువ గల పరిసర గ్రామస్తులు అటువైపు వెళ్లకుండా ప్రజాప్రతినిధులు, అధికా రులు వారికి సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆర్డీవో ఆదేశించారు. ఉమ్మడి మండలంలో పలు గ్రామాలకు ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతుండటంతో నవతెలంగాణలో మృత్యువుకు కేరాఫ్.. నిజాంసాగర్ కాలువ అనే శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనానికి ఆర్డీవో స్పందించారు. ఈ సందర్భంగా ఆయన తహసీల్దార్ మోతిసింగ్‌కు ఆదేశించడంతో తహసీల్దార్ వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మంగళవారం భారీ చేరికలు జరిగాయి. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు మంగ ళవారం ధర్మారెడ్డి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంజీవులు, విఠల్‌గౌడ్‌తో పాటు తాండూర్ సొసైటీ డైరెక్టర్లు సంగయ్య, రాజు, స్వరూపతో పాటు హనుమంతరెడ్డి, అంజయ్య, రమేష్, భూమయ్య, రాజారాం, కుమ్మరి పోశెట్టి, సాయిలు, ఆంధ్రయ్య, మాసంపల్లి శ్రీనివాసరెడ్డితో పాటు మరో 50 మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు శ్రీరామ్‌గౌడ్, రామచంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, వాసురెడ్డి, భీమిరెడ్డి, తదితరులున్నారు.

గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ సేవచేస్తా

- సెక్రటరీ ఎస్ఎన్‌పురం సాయిలు

నవతెలంగాణ-వర్ని

గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ సేవచేస్తానని సెక్రటరీ ఎస్ఎన్‌పురం సాయిలు అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తయి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న నుంచి మండలంలోని ఎస్ఎన్‌పురం జీపి సెక్రటరీ సాయిలు ప్రతిరోజు పారిశుధ్య పనులను చేయిస్తున్నారు. ప్రజలు అడుగక ముందే పనులు చేయిస్తూ పంచాయతీ పరిధిలో గల పలు కాలనీలో మురుగు కాలువలు, పైపులైన్ చేయటం, విద్యుత్ దీపాలు పెట్టడం, డ్రైనేజీలలో చెత్తచెదారాన్ని జేసీబీలతో తీస్తూ ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా శ్రద్ధ చూపుతున్నారు.

జడ్పీహెచ్ఎస్ పలుగు గడ్డ హైస్కూల్లో ఫేర్వేల్ పార్టీ



మాట్లాడుతున్న జడ్పిటిసి తిర్మల్‌గౌడ్

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని మంగళవారం జడ్పీహెచ్ఎస్ పలుగు గడ్డ హైస్కూల్లో ఫేర్వేల్ పార్టీని తొమ్మిదో తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఫేర్వేల్ పార్టీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి తిర్మల్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదువుకున్నటువంటి ఎందరో విద్యార్థులు గొప్ప మేధావులు అయ్యారన్నారు. అదేవిధంగా మీరు సైతం ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, ప్రసాద్, రాజేందర్, ఉష తదితరులు పాల్గొన్నారు.

14న మద్నూర్ గ్రామపంచాయతీ తైబజార్ వేలం

- రూ.50వేలు డిపాజిట్ పెడితేనే అర్హులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ తైబజార్ వేలంపాట ఈనెల 14న గురువారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీలో నిర్వహించనున్నట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తైబజార్ వేలంపాటలో పాల్గొనేవారు ఈనెల 14 ఉదయం 10 గంటలలోపు 50వేల రూపాయల చొప్పున డిపాజిట్ కట్టిన వారే వేలంపాటకు అర్హులని పేర్కొన్నారు.

బిజ్జల్‌వాడీ, కత్తల్‌వాడీ గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని బిజ్జల్‌వాడీ, కత్తల్‌వాడీ గ్రామ పంచాయతీలను జుక్కల్ ఎంపిడివో శ్రీనివాస్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా హరి తహారం, నర్సరీలు, నీటి సమస్యను పరిష్కరించడం, గ్రామ పరిశుభ్రత, వందశాతం పన్నుల వసూళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ, చెత్త సేకరణతో పాటు రికార్డుల నిర్వహణ చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులు దివ్య బిజ్జల్‌వాడీ జీపీ, రాజ్ కుమార్ కత్తల్‌వాడీ జీపీ కార్యదర్శికి సూచించారు. మాజీ సర్పంచ్ గొళే యాదవ్ ఆధ్వర్యంలో మొదటి సారిగా గ్రామానికి వచ్చిన ఎంపిడీవో శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రెండు గ్రామాల మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవోను సన్మానిస్తున్న నాయకులు

నేడు పొద్దు తిరుగుడు పంట కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ శ్రీనివాస్ పటేల్

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ప్రభుత్వం నాఫేడ్ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మద్నూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా పొద్దు తిరుగుడు పంటకు క్వింటాకు మద్దతు ధర రూ.6760 చొప్పున కొనుగోలు చేసేందుకు ఈనెల 13న బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావు చేతులు మీదుగా మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రారంభించనున్నట్టు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ శ్రీనివాస్ పటేల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సభ్యులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

రక్తదానం చేసిన ఉపాధ్యాయులకు ప్రశంసపత్రాలు అందజేత



ప్రశంస పత్రాల అందజేత

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 9న రక్తదానం చేసిన ఉపాధ్యాయులకు మంగళవారం ఎంపీపీ రాజుదాస్, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు ఫణి కుమార్ రక్త దాతలకు సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజుదాస్ మాట్లాడుతూ పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలం నుంచి ఐదుగురు ఉపాధ్యాయులు రెడ్‌క్రాస్ సొసైటీకి రక్తదానం చేశారని, వారి సేవను గుర్తించి ఎమ్మెల్యే రగోత్తంరెడ్డి రక్తదాలకు ప్రశంసపత్రాలను పంపినట్లు ఆయన పేర్కొన్నారు. వాటిని మంగళవారం మండల కేంద్రంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో రక్తదాతలకు సన్మానించి ప్రశంసపత్రాలు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. రక్తదానం చేసిన వారిలో రఘురాజ్, మీరాబాయి, ఫణికుమార్, దశరథ్, వినీల్‌కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు, ప్రసాద్, కవిత, సుకుమార్, రాఘవేంద్ర, శ్రీహరి తదితరులున్నారు.

దేశాభివృద్ధికి మహిళలు వెన్నెముక

- జిల్లా న్యాయమూర్తి ఎస్.ఎన్.శ్రీదేవి
- చాయ్ అమ్మే ఆడపడుచుకు సన్మానం

నవతెలంగాణ-కామారెడ్డి

కుటుంబం, సమాజంతో పాటు దేశాభివృద్ధిలో మహిళలు వెన్నెముకగా నిలుస్తున్నారని జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వారిని పురుషులతో సమానంగా గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళ వారోత్సవాల్లో భాగంగా కోర్టు ఆవరణ సమీపంలో గత 20 ఏండ్లుగా టీ దుకాణం నిర్వహిస్తూ నలుగురి సంతానాన్ని పెంచి పోషించిన శారద అనే మహిళను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్‌పర్సన్ మంగళవారం సన్మానించారు. ఒంటరిగా ఉంటూనే ఏమాత్రం ధైర్యాన్ని కోల్పోకుండా తన స్వశక్తితో కుటుంబ బాధ్యతలను సక్రమంగా ముందుకు సాగిస్తున్న ఆమెను న్యాయమూర్తి అభినందించారు. ఆమెకు మరింత ధైర్యాన్ని కల్పించి బహుమతి ఇచ్చారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సమాజంలో మహిళలపై వివక్ష అనేక అనర్థాలకు దారితీస్తుందని చెప్పారు. ఉన్నత ఆలోచనలు, ఆరోగ్యవంతమైన సమాజం మహిళ ద్వారానే సాధ్యమని గుర్తు చేశారు. కార్యక్రమంలో న్యాయ సేవ అధికార సంస్థ సూపరింటెండెంట్ వంచ చంద్రరెడ్డి, ఖాన్, శ్రావణ్, పోలీస్ లైసెన్ అధికారులు విట్టల్, హన్మండ్లు పాల్గొన్నారు.



మహిళను సన్మానిస్తున్న న్యాయమూర్తి, తదితరులు

హైదరాబాద్ తరలిన మహిళా సంఘాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

కోటగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో నిర్వహించే మహిళ సదస్సు కార్యక్రమానికి కోటగిరి మండలం నుంచి 100 మంది మహిళలతో రెండు బస్సులలో మంగళవారం బయలుదేరారు. ముఖ్యంగా మహిళలకు వడ్డీలేని రుణాలను విడుదల, మహిళలకు ఇన్సూరెన్సు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థికభివృద్ధికి సదస్సు కోసం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సదస్సు కోసం మహిళలను తీసుకెళుతున్నట్లు బస్వాంత్‌రావు తెలిపారు. వీరితోపాటు సీసీలు విఠల్, సాయిబాబా, గంగారాం, ఆశావర్కర్లు, ఈవోఏలు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

నాగిరెడ్డిపేట్ : మండలం నుంచి సికింద్రాబాద్‌కు 100 మంది డ్వాక్రా మహిళలు తరలివెళ్లినట్లు ఏపీఎం జగదీష్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ తదితర అంశాలపై మహిళా సంఘాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నారని ఆయన పేర్కొన్నారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్‌పూర్ గ్రామం నుంచి ఒక బస్సు గోపాల్‌పేట్ నుంచి ఒక బస్సు రెండు బస్సులలో 100 మంది డ్వాక్రా మహిళలు తరలినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ఎంపీపీ రాజుదాస్ ప్రారంభించారు. ఆయన వెంట ఏపిఎం జగదీష్, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

దోమకొండ : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న స్వయం సహాయక సంఘాల మహిళా సదస్సుకు దోమకొండ మండల కేంద్రం నుంచి ఎంపీడీఓ రమేష్, జడ్పీటీసీ తీర్మల్‌గౌడ్ ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులు తరలివెళ్తున్న బస్సులకు మంగళవారం బస్సులలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల సంఘాలకు వడ్డీ లేని రుణాలు, గ్రామ సంఘం సభ్యురాలికు ఇన్సూరెన్స్ పథకాలను ప్రారంభించే కార్యక్రమం సమావేశానికి దోమకొండ మండలం నుంచి పెద్దఎత్తున స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇక్కడ నుంచి బస్సులలో తరలివెళ్లారు. కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం రాజు, సీసీలు రమేష్, గ్రామ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కోటగిరి: సదస్సుకు వెళ్తున్న మహిళలు



దోమకొండలో...

కృష్ణాజివాడిలో ఘనంగా మహిళా దినోత్సవం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కృష్ణాజివాడి ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామస్వామి మాట్లాడుతూ.. మహిళ కుటుంబం నుంచి సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, ఎందరో వీర వనితల స్ఫూర్తిని ఆధారం చేసుకుని నేడు మహిళలు ఆయా రంగాలలో విశిష్టమైన ప్రగతిని సాధిస్తూ పురుషులకు దీటుగా అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్నందుకు మనమందరం గర్వపడాలన్నారు. మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని సమాజసేవకు అంకితం కావాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులైన నివేదిత, శ్వేత, సుజాత, వాణిశ్రీ, సుమలత, శ్రీలౌక్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి, ఉపాధ్యాయులు గిర్మాబోయి (గిరి), గంగాధర్, రమేష్, సత్యనారాయణ, బాపూరావు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలను సన్మానించిన పలువురు

మంగళ్‌పాడ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్ష వ్యక్తం చేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూర్ శ్రీనివాస్‌గౌడ్, ఇల్లెందుల రంజిత్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఎడపల్లి మండల ఉపాధ్యక్షులు చేపూర్ శ్రీనివాస్‌గౌడ్, ఇల్లెందుల రంజిత్‌గౌడ్, రాజా, మాజీ ఉపసర్పంచ్ కుంట శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బుడ్డా విజయలక్ష్మి పోశెట్టి, బూరెడి జయరాం, మన్నె శోభ, బుడ్డ చిన్న గంగారం, బూరెడి రాజయ్య, ఎర్రోళ్ల అబ్బయ్య, దత్తు, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడికి ఘన సన్మానం



సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా ధర్మారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్‌గౌడ్‌ను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు నియమించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ధర్మారెడ్డి గ్రామానికి చేరుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్మోహన్ తనపై నమ్మకంతో మండలాధ్యక్షుడిగా నియమించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం అందరితో కలిసిమెలిసి పని చేస్తానని తెలిపారు.

ప్రజాసమస్యలపై కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజా సమస్యలపైన కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని బిజెపి కార్పొరేటర్లు మంగళవారం మున్సిపల్ కమిషనర్‌ని కోరారు. గత బడ్జెట్ సమావేశంలో నగరంలోని పలు సమస్యలపై చర్చించే అవకాశం రాలేదని, అందువల్ల ప్రజల సమస్యలపై చర్చించేందుకు, డివిజన్ లో అభివృద్ధి పనుల కోసం ఒక్కో డివిజన్‌కు పది లక్షల రూపాయలు కేటాయించడంపై సరైన స్పష్టత రాలేదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న డివిజన్‌కి కోటి రూపాయల అభివృద్ధి పనుల గురించి చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ మకరందను బిజెపి కార్పొరేటర్ కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, డివిజన్ల వారీగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు, కర్పొరెటర్లు ప్రవళ్ళిక, ఆకుల హేమలత, మల్లేష్ యాదవ్. మొట్టు విజయ్, బంటు వైష్ణవి తదితరాలు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆర్మూర్



వినయ్‌రెడ్డిని సన్మానిస్తున్న పలువురు

ప్రైవేటు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అసో సియేషన్ సెక్రటరీ విద్య ప్రవీణ్ పవర్ అన్నారు. మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల సమస్యల పైన చర్చించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తానని డివిజన్ ప్రాంతంలో పాటశాల విద్య బలోపేతాని అందరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ కోశాధికారి స్కాలర్స్ వేణు, సలహాదారులు కాంతి గంగారెడ్డి, మానస గణేష్ , జెంటిల్ కిడ్స్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కామర్స్ విద్యార్థుల నైపుణ్య వేదిక ప్రేరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోగల డిగ్రీ కళాశాలలో చదువుతున్న కామర్స్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి తెలంగాణ కామర్స్ అసోసియేషన్, తెలంగాణ యూనివర్సిటీ కామర్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రొఫెసర్ డాక్టర్ రాంబాబు గోపిశెట్టి తెలిపారు. ఈనెల 14నుండి 18వరకు కళాశాల స్థాయిలో వ్యాసరచన కామర్స్ క్విజ్, కామర్స్ క్విస్టా, వకృత్వం, జస్ట్-ఏ మినిట్, పేపర్ ప్రజెంటేషన్, పిపిటి పేస్ పెయింటింగ్, రంగోలి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కళాశాలల స్థాయిలో విజేతలకు ఈనెల 20న యూనివర్సిటీ స్థాయిలో పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన వారికి ఈ నెల 23న సికింద్రాబాద్ పీజీ కళాశాలలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ను తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదిగిరి ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులు వారి ప్రతిభను ప్రదర్శించటానికి ప్రేరణ అనేది చక్కటి వేదిక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కామర్స్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రొఫెసర్ డాక్టర్ రాంబాబు నాలుగేళ్లుగా ప్రేరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని, దీనివల్ల ఎంతోమంది విద్యార్థులు ప్రయోజనం పొందారని తెలిపారు. కార్యమకంలో వర్సిటీ ఆర్గనై జింగ్ కో- ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సభ్యులు డాక్టర్ శ్వేత, డాక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన మహిళలు



సభకు తరలుతున్న మహిళలు

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

సీఎం రేవంత్ రెడ్డి సభకు బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ ఆధ్వర్యంలో బాల్కొండ నియోజకవర్గం నుంచి భీంగల్ మండలం గోనుగొప్పుల గ్రామం నుండి మహిళలు తరలివెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చరణ్ గౌడ్, నల్ల వెల్లి బోజగౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర బోజరెడ్డి, లింబాద్రి, సీసీ నరేష్ పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

- జిల్లా అధ్యక్షులు దినేష్ కుమార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దేశ ప్రధాని నరేంద్ర మోదీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కుమార్ కులాచారి అన్నారు. హైదరాబాద్ ఎల్ బీ స్టేడియంలో జరుగుతున్న భాజపా బూత్ అధ్యక్షుల విజయ సంకల్పయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన చలో హైదరాబాద్ బస్సు యాత్రను మంగళవారం డిచ్ పల్లి రైల్వేస్టేషన్ వద్ద జిల్లా అధ్యక్షులు దినేష్ కుమార్, ఎంపీపీ గద్దె భూమన్న తో కలిసి ప్రారంభించారు. ఆనంతరం దినేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెండున్నర వేల మంది ఆత్మీయ సభకు తరలినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు వెంకటరమణ, చంద్రకాంత్, వివిధ మండలాల నుంచి భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో బాలికలదే పైచేయి



ఢిగ్రీ ఫలితాలు విడుదల చేస్తున్న రిజిస్ట్రార్, తదితరులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో బిఏ,బీకాం, బీఎస్సీ మొదటి, మూడవ, ఐదవ రెగ్యులర్ సెమిస్టర్ ఫలితాలను తెలంగాణ విశ్వవిద్యాల వైస్ -ఛాన్సలర్ బుర్ర వెంకటేశం ఆదేశం మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి మంగళవారం విడుదల చేశారు. మొదటి సెమిస్టర్‌లో బాలురు 3619 మంది కాగా బాలికలు 5015 మందితో కలిపి 8634 మంది హాజరయ్యారు. ఇందులో 8.87 శాతంతో 321 మంది బాలురు, 34.08 శాతంతో 1709 మంది బాలికలు మొత్తం 23.51 శాతంతో 2030 మంది ఉత్తీర్ణులైనారు. 3వ సెమిస్టర్ ఫలితాల్లో 3220మంది బాలురు, 4927 బాలికలు మంది మొత్తం 8147 మంది హాజరు అయ్యారు. ఇందులో (16.30శాతం) 525 మంది బాలురు (42.38 శాతం) 2088 మంది బాలికలు మొత్తంగా (32.07 శాతం)2613 మంది ఉత్తీర్ణులైనారు.5వ సెమిస్టర్ ఫలితాల్లో 3882మంది బాలురు 5457 బాలికలు మంది మొత్తం 9339 మంది హాజరు అయినారు. ఇందులో (21.84శాతం) 847 మంది బాలురు (50.91 శాతం) 2778 మంది బాలికలు మొత్తంగా (38.83 శాతం)3626మంది ఉత్తీర్ణులైనారు.

సైన్స్ బిల్డింగ్ తనిఖీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో నిర్మిస్తున్న సైన్స్ బిల్డింగ్ నిర్మాణ నాణ్యతా ప్రమాణాలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి పరిశీలించారు. అనంతరం రిజిస్ట్రార్ ప్రభుత్వ ఏజెన్సీ తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్, విమెన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవదాస్‌ను గ్రౌండ్ ఫ్లోర్‌లో పగుళ్ల లీకేజీలపై వివరణ కోరారు. దేవదాసు మొదటి అంతస్తు నిర్మాణ దశలో ఉన్నందున జాయింట్స్ దగ్గర వాటర్ లీకేజీ సాధారణమని మొదటి అంతస్తు పూర్తయిన అనంతరం కింది బిల్డింగ్లో ఉన్న పగుళ్ల, లీకేజీలను పూర్తిచేసి జూన్ మాసంలో బిల్డింగ్ అప్పగిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నామని రిజిస్టార్‌కు హామీనిచ్చారు. ఎలాంటి పగుళ్ల, లీకేజీ లేకుండా జూన్ మాసం లోపు నిర్మాణాన్ని పూర్తిచేసి విశ్వవిద్యాలయానికి అప్పగించాలని రిజిస్ట్రార్ కోరారు. తనిఖీలో విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ఇంజనీర్ వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

బాగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

- జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్

విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని బాగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థినిలతో ముచ్చటించారు.పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున బాగా చదివి పరీక్షలు మంచిగా రాయాలన్నారు. పరీక్షలు అంటే భయపడొద్దు అని, భయపడితే భవిష్యత్తులో ముందుకు వెళ్లలేమని విద్యార్థులకు సూచించారు. జీవితంలో పైకి ఎదిగేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడి చదవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదని, పునాది బాగుంటేనే భవిష్యత్తులో జీవితం బాగుంటుంది అన్నారు. విద్యార్థులు మంచి గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించడం ద్వారా చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షల సమయంలో విద్యార్థులు ఉత్తమ గ్రేడ్లు సాధించేందుకు పాటించాల్సిన పలు సలహాలు సూచనలను అందజేశారు. ఆయన వెంట జిసిఈఓ వనిత, మండల విద్యాధికారి ఆంధ్రయ్య, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని గంగామణి, తదితరులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షల్లో 497 మంది గైర్హాజరు

- 26 మంది పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇంటర్ రెండవ సంవత్సరం అర్థశాస్త్రం, భౌతిక శాస్త్రం పరీక్షల్లో జిల్లాలో ఒక రోజే 26 మంది పై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా, 497 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బోర్డ్ స్క్వాడ్ బృందం తనిఖీలో 16 మంది విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అయ్యాయని, అలాగే దర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 9 మంది విద్యార్థులు కాపీ చేస్తుండగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. నిజామాబాద్ పట్టణంలోని హరిచరణ్ జూనియర్ కలాశాలలో ఓ విద్యార్థి చీటీలు రాస్తుండగా ఫ్లైయింగ్ స్క్వాడ్ పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. జిల్లాలో మంగళవారం 95.9 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, స్క్వాడ్ ల ఆధ్వర్యంలో 46 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 34 మంది విద్యార్థుల పై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయని అన్నారు.

జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ 4 కళాశాలలు, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, రజియుద్దిన్ అస్లాం, దేవరామ్ లు 8 పరీక్ష కేంద్రాలను, హై పవర్ కమిటీ డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో 6 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్లు 22 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని తెలిపారు. మొత్తం 16,633 మంది విద్యార్థులకు గాను 16,136 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని అన్నారు.

ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలి

- అడిషనల్ కలెక్టర్ అంకిత్

నవతెలంగాణ-భీంగల్



ఆన్‌లైన్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్

ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ మండల అధికారులకు సూచించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూములను, మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలనలో ప్రజల నుండి స్వీకరిస్తున్న సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ప్రజా పాలనలో భాగంగా గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సేవా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు.పని నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలతో సిబ్బంది స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల ఈవీఎంలు భద్రపరిచే గదులు అనువైనవి గా ఉండాలని మండలాధికారులకు తెలిపారు. ఈయన వెంట ఎంపీడీవో సంతోష్ కుమార్, తహసీల్దార్ శ్రీలత, ఎంపీ ఓ గంగామోహన్, మండల అధికారులు ఉన్నారు.

కిసాన్ పంచాయతీని విజయవంతం చెయ్యండి

నవతెలంగాణ-సిరికొండ



మాట్లాడుతున్న నాయకులు

సంయుక్త కిసాన్ మోర్చ ఎస్‌కేఎం ఆధ్వర్యంలో ఈనెల 14న జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో జరిగే కిసాన్ పంచాయతీ కార్యక్రమం లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్ మార్క్స్ రైతాంగాన్ని కోరారు. మండల కేంద్రంలోని గడ్కోలు లో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో రైతు ఉద్యమానికి ప్రధాని మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పర్చాలనే డిమాండ్ తో సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో కిసాన్ మహా పంచాయతీలను నిర్వహిస్తున్నాం అన్నారు ఎంఎస్‌పీ మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని తీసుకురావాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022 ను ఉపశమహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి 100 బైకులతో బైక్ ర్యాలీ ధర్నాచౌక్ వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం కిసాన్ పంచాయతీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఢిల్లీలో లక్ష మంది రైతులతో జరుగుతున్న ధర్నాకు మద్దతుగా చేపడుతున్నట్టు తెలిపారు. సమావేశంలో మండల నాయకులు. గులాం హుస్సేన్, నిమ్మల భూమేష్ సంజీవ్, నర్సాగౌడ్, శివరాజ్, రాములు, కృష్ణ, సాయికుమార్, సాకలి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో ప్రొటోకాల్ రగడ

- అక్రమ ఇసుక తరలింపుపై చర్చ

నవతెలంగాణ-ఏర్గట్ల



మాట్లాడుతున్న దృశ్యం

మండలకేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో మొదటగా వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ...మూడు ఎకరాల వరకు రైతుబంధు డబ్బులు పడ్డాయని, మిగతా సమాచారం తమకు అందలేదని అన్నారు.అనంతరం సభలో ప్రొటోకాల్ రగడ మొదలైంది. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివ చరణ్‌ను ఉద్దేశించి ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్ మాట్లాడుతూ... ఇటీవలే మండలంలో రోడ్లు, డ్రైనేజి నిర్మాణాల ప్రారంభించినట్టు మమ్మల్ని అధికారికంగా ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన తమను పిలవకపోవడం ఏంటని, తమను అవమానపరచడం తగదని, మరోసారి ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. గ్రామాల్లో అనుమతి లేకుండా నడుస్తున్న అక్రమ ఇసుకను గురించి ఎంపీటీసీ జక్కని మధుసూదన్, ఎమ్మార్వో మహమ్మద్ యూసుఫ్‌ను అడిగారు. గ్రామాల్లో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించ రాదని, తమ దృష్టికి వస్తే ఇసుక తరలిస్తున్న వాహనాలను పట్టుకొని, జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎమ్మార్వో అన్నారు. విద్యుత్ అధికారి సురేష్ మాట్లాడుతూ...గృహ జ్యోతి పథకంలో భాగంగా మండలంలోని 4961 మీటర్ల గాను 2436 మీటర్లకు జీరో బిల్లు వచ్చిందని, రేషన్ కార్డు కలిగి ఉండి జీరో బిల్లు రానివారు ఎంపీడీఓ కార్యాలయంలో పూర్తి వివరాలు అందించి లబ్ధి పొందవచ్చని అన్నారు. రేషన్ కార్డు ఉండి జీరో బిల్లు రాని వారిని బిల్లులు అడగమని, మూడు నెలల వరకు సరిచేయించుకుని లబ్ధి పొందాలని, ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఏర్గట్ల వసతి గృహ సంక్షేమాధికారి రాము మాట్లాడుతూ... డిఎస్సి పరీక్షలకు సన్నద్ధం అయ్యే ఎస్సి, ఎస్టీ, బీసీ, వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం జిల్లాకు 100 సీట్లు కేటాయించి 75 రోజుల పాటు ఉచిత కోచింగ్, ఉచిత వసతి ఏర్పాటు చేసిందని, దీని కోసం ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చని అన్నారు. పశువైద్యాధికారిణి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ... రైతులు కిసాన్ క్రెడిట్ కార్డులను అప్లై చేసుకోవాలని, ఈ కార్డుతో రైతు లక్షా 60 వేల రుణం పొందవచ్చని అన్నారు. గొర్రెల పథకంలో భాగంగా డీడీలు కట్టి గొర్రెలు రాని యాదవులు తమ డబ్బులను వెనుక్కు తీసుకోవాలనుకుంటే దరఖాస్తు చేసుకుని డబ్బులు పొందవచ్చని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా నాటిన మొక్కలను ఉద్దేశపూర్వకంగా నరికినా, కాల్చివేసిన కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారి రాథోడ్ అన్నారు. ఇలా ఎవరైనా చేస్తే కార్యదర్శులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నీటిపారుదల శాఖ అధికారి మాట్లాడుతూ... మార్చ్ 7 నుండి 24 వరకు రైతుల కోసం నీటి విడుదల జరుగుతుందని దీనిని ఉపయోగించుకోవాలని తెలిపారు. రాత్రిళ్ళు దొంగతనంగా తూములను విప్పుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యా శాఖ వారు మాట్లాడుతూ... ఈ సంవత్సరం ఏర్గట్ల సెంటర్‌లో మండల వ్యాప్తంగా 146 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, దీని కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పిటీసీ గుల్లే రాజేశ్వర్, ఎంపీటీసీలు జక్కని మధుసూదన్, బొల్లి శంకర్, కోఆప్షన్ సభ్యుడు అష్రాఫ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

వేలం పాటల వాయిదా



మాట్లాడుతున్న దృశ్యం

నవతెలంగాణ-నవీపేట్

గ్రామపంచాయతీలో మేకల సంత, వారాంతపు సంత, సులబ్ కాంప్లెక్స్ వేలంపాటలను మంగళవారం నిర్వహించగా అప్‌సెట్ ప్రైస్ రాకపోవడంతో కార్యదర్శి రవీందర్ నాయక్ గురువారానికి వాయిదా వేశారు. గతంలో మేకల సంతకు 55 లక్షల 16 వేలు పలుకగా ఈసారి 39 లక్షలకు వారంతపు సంత గతంలో 15 లక్షలు పలకగా ఈసారి కేవలం ఒక లక్ష మాత్రమే ఎండి మజర్ పాట పలకడంతో అప్ సెట్ ప్రైస్ రాకపోవడంతో అధికారులు వాయిదా వేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగ్‌నాథ్, ఎంపీఓ రామకృష్ణ, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జన్నేపల్లి సంత వేలం

నవీపేట్ : మండలంలోని జన్నేపల్లి వారాంతపు సంత వేలం పాటను బుధవారం నిర్వహించనున్నట్లు కార్యదర్శి కవిత మంగళవారం తెలిపారు. గత సంవత్సరం వారాంతపు సంతకు మూడు లక్షల 5 వేలు పలికిందని తెలిపారు. ఆసక్తిగల వేలంపాట దారులు 11 గంటలలోపు 20 వేల డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు.

స్వయం పాలన దినోత్సవం



నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..

మొక్కలకు రెండు పూటల నీరు అందించాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేసవి ఎండలు ముదురుతున్నందున నర్సరీల్లో మొక్కలకు ఉదయం, సాయంత్రం రెండు సమయాల్లో నీటిని అందించాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ నర్సరీల నిర్వహకులకు సూచించారు. మంగళవారం మండలంలోని బషీరాబాద్ గ్రామంలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని ఆయన పరిశీలించారు. ఎండల నుండి మొక్కలను కాపాడేందుకు షెడ్ నెట్‌లను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కల సంరక్షకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏవైనా మొక్కలు ఎండిపోతే తక్షణమే వాటి స్థానంలో కొత్త మొక్కలను సిద్ధం చేయాలన్నారు. నర్సరీలో మొక్కల పెంపకంలో అలసత్వం చూపొద్దని, నిర్దేశించిన లక్ష్యం మేరకు నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలని తెలిపారు. నర్సరీల నిర్వాహకులకు పలు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

లెప్రసి సర్వేకు వేతనం చెల్లించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి



నవతెలంగాణ-వర్ని(మోస్రా)

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆశా కార్యకర్తలు గతంలో చేసిన అనేక సర్వేలకు ప్రభుత్వం వేతనం చెల్లించలేదని, వెంటనే గతంలో చేసిన సర్వేలకు సంబంధించిన వేతనం చెల్లిస్తేనే ఇప్పుడు లెప్రసీ సర్వే చేస్తామని ఆశా కార్యకర్తలు అన్నారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మోస్రా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు నన్నేసాబ్, మేకల మల్లేష్ మాట్లాడుతూ.. పాత బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం మళ్లీ సర్వేలు చేయించడం ఆశా కార్యకర్తల శ్రమను దోచుకోవడమేనని మండిపడ్డారు. లెప్రసీ సర్వేలో పురుషుడిని పరిశీలించడానికి మగ వాలంటీర్‌ను పంపించాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్వే ఫారాలు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా యూనియన్ అధ్యక్షురాలు ఆసియా, నాయకులు సాత్విక, భాగ్యలక్ష్మి, శ్రీలేఖ, శ్యామల, సుమలత, పద్మ ఉమ, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించండి

• సైకిల్ యాత్రలో గుర్రపు మచ్చేందర్

నవతెలంగాణ-మద్నూర్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీగా ఇండిపెండెంట్‌గా పోటీచేసే తనను గెలిపించాలని, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి గుర్రపు మచ్చేందర్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తన జన చైతన్య సైకిల్ యాత్ర ద్వారా జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని మద్నూర్ మండల కేంద్రానికి మంగళవారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన 15 సంవత్సరాల కాలంగా జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి ఎంపీగా గెలిచిన వ్యక్తులు కావలసిన అభివృద్ధిని సాధించలేకపోయారని అన్నారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకుల కోసం పరిశ్రమల ఏర్పాటు గానీ, వ్యవసాయ రంగ అభివృద్ధికి సాగునీటి సౌకర్యం సాధించలేకపోయారని చెప్పారు. ఆ వ్యక్తులే మళ్లీ పోటీకి సిద్ధమవుతున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఆయనను తన బంధుమిత్రులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్



మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను వాసవీ క్లబ్ అధ్యక్షులు అల్లాడి సుదర్శన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు లింగం, బాలాజీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

• రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఏ క్షణంలోనైనా షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నందున ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని, ఎన్నికల ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఎన్నికల నిర్వహణ అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, వాటి సత్వర పరిష్కారం, 18 - 19 వయస్సు కలిగిన యువతచే ఓటరు జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖాస్తులు చేయించడం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, మోడల్ పీ.ఎస్ ల ఏర్పాటు, మృతి చెందిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో చేపట్టాల్సిన చర్యలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్, భద్రతాపరమైన ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షిస్తూ, జిల్లా ఎన్నికల అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గత ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెక్టోరల్ అధికారులచే సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను సేకరించాలని, వాటి వివరాలను సకాలంలో పంపించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఇప్పటికే నియమించినట్లైతే శనివారం మొదటి ర్యాండమైజేషన్ జరపాలని, ఈ.వీ.ఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా ఒకే రోజున, ఒకే సమయంలో అన్ని జిల్లాలలో చేపట్టాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని, తమకు పోస్టల్ బ్యాలెట్ వసతి కల్పించలేదని ఏ ఒక్కరు కూడా ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం కల్పించవద్దని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, నోడల్ అధికారి సురేష్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, శ్రీరాం దత్తు, భుజంగరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అధికారులు

మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్‌గా షేక్ మున్న బాధ్యతల స్వీకరణ



మున్సిపల్ ఇంఛార్జ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న షేక్ మున్న

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్‌గా వైస్ చైర్మన్ షేక్ మున్న మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. గత జనవరి 4న మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్‌పై బీఆర్ఎస్ పార్టీకి చెందిన సొంత కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. అవిశ్వాసం నెగ్గిందని తీర్పు రావడంతో కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉత్తర్వుల మేరకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు ..ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి ఆరు కోట్ల నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చారని తెలిపారు. బడుగు, బలహీన, పేద ప్రజల సంక్షేమానికి నిర్విరామ కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు,, కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు అయ్యప్ప శ్రీనివాస్, ఆకుల రాము, చాలా ప్రసాద్, ఇట్టెడి నర్సారెడ్డి, ఖాందేశ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్కో ఆర్‌జిబి సభ్యుడిగా రేగుంట దేవేందర్



నియామకపత్రం అందుకుంటున్న రేగుంట దేవేందర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, కమ్మర్ పల్లి సింగిల్ విండో చైర్మన్ రేగుంట దేవేందర్ ఇఫ్కో కంపెనీ ఆర్జీబీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ఇఫ్కో కంపెనీ సమావేశంలో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లా తరఫున ఎన్నికల్లో పోటీ చేసిన దేవేందర్ విజయం సాధించి ఆర్ జి బి సభ్యుడిగా ఎన్నికయ్యారు. మండలానికి చెందిన రేగుంట దేవేందర్ కు ఇఫ్కో కంపెనీ ఆర్జీబీ సభ్యుడుగా ఎన్నికవ్వడం పట్ల మండలంలోని సొసైటీల పాలక వర్గం సభ్యులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక లావాదేవీలు నిలిచిపోకుండా కొత్త ఎస్‌ఎంసీలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆర్థిక లావాదేవీలు నిలిచిపోకుండా కొత్త ఎస్ఎంసీలు ఏర్పాటు చేసిందని డిఇఓ దుర్గాప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారుల ఆదేశాల మేరకు లావాదేవీలు నిలిచిపోకుండా కొత్త ఎస్ఎంసీల ఏర్పాటు అని పేర్కొన్నారు. అన్ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ మినహా అన్ని మేనేజ్‌మెంట్‌ల క్రింద ఒకటి నుండి 8వ తరగతి వరకు (ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్) లో అన్ని ఎలిమెంటరీ పాఠశాలల హెచ్ఎంలకు అవసరమైన సూచనలను ప్రభుత్వం, స్థానిక సంస్థ, కెజీబివిఎస్, యుఆర్ఎస్, మోడల్ స్కూల్స్, టీఎస్ఆర్ఈఐఎస్ స్కూల్స్, అన్ని ప్రభుత్వ సమగ్ర శిక్ష, మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి, ఎస్ఎంసీ ల పిఎఫ్ఎంఎస్ లావాదేవీల విషయంలో చెక్కులు లేదా పిపిఏలపై ప్రమాణాలను అనుసరించడానికి ఆర్థిక లావాదేవీలు నిలిచిపోకుండా కొత్త ఎస్ఎంసీల ఏర్పాటని తెలిపారు. ఒకే ఉపాధ్యాయ పాఠశాలలు కాకుండా ఇతర అన్ని పాఠశాలలకు ఎస్ఎంసీల పిఎఫ్ఎంఎస్ లావాదేవీల విషయంలో పధానోపాధ్యాయుడు, అదే పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు చెక్కులు లేదా పిపిఏ లపై సంయుక్తంగా సంతకం చేయాలని కోరారు. ఒకే ఉపాధ్యాయ పాఠశాలల విషయంలో, ఎస్ఎంసీ యొక్క పీఎఫ్ఎంఎస్ లావాదేవీల విషయంలో ప్రధానోపాధ్యాయుడు, సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం చెక్కులు లేదా పిపిఏ లపై సంయుక్తంగా సంతకం చేయాలని సూచించారు. సివిల్ వర్క్‌లకు సంబంధించిన పనులను చేసేటప్పుడు పాఠశాల, సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంల ఉపాధ్యాయులందరి తీర్మానం తప్పనిసరి చేయబడుతుందని పేర్కొన్నారు. పథకాల ఖాతాల కోసం సంబంధిత బ్యాంకుల మేనేజర్లు ఉమ్మడి సంతకం ద్వారా బ్యాంకు ఖాతాలను నిర్వహించేందుకు ఎస్ఎంసీ పైన పేర్కొన్న ఆర్థిక లావాదేవీలను వెంటనే చేపట్టాలని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని డిఇఓఎస్, ఈఓడిపిఓఎస్, ఎస్ఎస్ తీసుకోవాలని అభ్యర్థించారు,

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సుచరిత, పండ్ల పరిశోధన స్థానం సంగారెడ్డి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవికాలంలో మామిడిలో పిందెరాలడం అందుకు గల కారణాలు, వీటి నివారణ చర్యలను వివరించారు. అదేవిధంగా మామిడి సాగులో వివిధ రకాల చీడపీడలపై రైతులకు వివరించారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ జగిత్యాల మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో అధిక ఉష్ణోగ్రత ప్రభావం వల్ల వివిధ పంటల్లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గూర్చి, అదేవిధంగా వరి సాగులో వచ్చే రెండు నెలలపాటు తీసుకోవలసిన నీటి యాజమాన్య పద్ధతుల గూర్చి రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రియాంక, సతీష్, నందేవ్, అనిల్, సంయుక్త, గజానన్, భాజన్న, లక్ష్మణ్ మండల రైతులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని పనిచేస్తున్న సుమారు 80 మహిళా ఉపాధ్యాయులకు సన్మానం ఘనంగా సన్మానించారు. మండల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తపాస్ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి చేతుల మీదుగా మహిళ ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు కిషన్ గౌడ్, సభ్యులు రమేష్, శంకర్ గౌడ్, రవీందర్, మారుతి, శ్రీనివాస్, రాజు, ఆనంద్, రమేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎల్లారెడ్డి మండల కార్యదర్శిగా ఆంజనేయులు



నియామకపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎల్లారెడ్డి మండల అధ్యక్షులగా ఆంజనేయులును మంగళవారం ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎల్లారెడ్డి మండలం కార్యదర్శిగా ఆంజనేయులును నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాలకు పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా ముందుగా ప్రధానమైన పదవి బాధ్యతలను ముఖ్యమైన కార్యకర్తలకు అందజేస్తున్నామని తెలియజేశారు. ఎల్లారెడ్డి మండలం జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా నూతనంగా నియమితులైన ఆంజనేయులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పజెప్పిన జిల్లా, రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాముని సుదర్శన్ నేత, జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, బీసీ సంఘం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి శ్రావణ్‌కుమార్‌గౌడ్, కామారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు సంగాగౌడ్, లింగంపేట్ యూత్ నాయకులు మహేష్‌బాబు, బీసీ నాయకులు శంకర్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జిఎన్‌ఎమ్‌లను విధుల్లోకి తీసుకోవాలి

• ఎమ్మెల్సీ మహేష్‌గౌడ్‌కు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, జీఎన్ఎంలు

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో ఔట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సులుగా పనిచేస్తున్న ఎంప్లాయిస్‌ను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. మంగళవారం నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ నర్సింగ్ ఆఫీసర్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిందన్నారు. కోవిడ్ కాలంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించారని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పర్మనెంట్ నర్సింగ్ ఆఫీసర్ల స్థానంలో పనిచేసిన వీరిని తొలగించడం అన్యాయం అని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖలోని వివిధ డిపార్ట్మెంట్లో కాంట్రాక్ట్ పద్ధతిలో అందరిని యధావిధిగా కొనసాగించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించిన వీరిని తొలగించడంతో కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులను యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంధ్యారాణి, శకుంతల దివ్య రేవతి శ్రీలత సల్మా, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ కస్తూర్బా పాఠశాలలో విజయస్ఫూర్తి

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమాన్ని హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించినట్టు హెల్పింగ్ బ్రిడ్జ్ ఎడ్యుకేషన్ సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు సత్యనారాయణరెడ్డి, కృష్ణకర్, రజనీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ప్రణాళికతో, గట్టి సంకల్పంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పదవ తరగతి తర్వాత అనేకమైన విద్య, ఉద్యోగ అవకాశాలుంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ సేవలో నిమగ్నం కావాలని తెలిపారు. పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు 10జీపీఏ సాధించాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు లింగంపేటకు చెందిన సింగరేణిలో పనిచేసే రాజారాం కిరణ్ సహకారంతో పరీక్ష ప్యాడ్లను బహుమతిగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసంతి మాట్లాడుతూ.. హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రతి విద్యార్థి జీవితాన్ని మార్చేది కేవలం చదువు మాత్రమేనని ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువును ఆపివేయకుండా బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు భగత్, ఉపాధ్యాయులు విక్రమ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

• తీరిన లోవోల్టేజ్ సమస్య

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలో లోవోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉండడంతో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుకు సమస్యను వివరించగా.. ఆయన సానుకూలంగా స్పందించి మంగళవారం కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు అధికారులు కొత్త 63 కె.వి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లింగంపేట్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు బుర్ర నారగౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు సుప్పల రాజు, బైరయ్య, ఫతియోద్దీన్, జొన్నల రాజు, తాడూరి రామగౌడ్, పోతాగొని ప్రసాద్‌గౌడ్, నగేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక ఆలయం వార్షికోత్సవం

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో గల వినాయకుని ఆలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఆలయ కమిటీ, కాలనీవాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

అమీత్‌షాను కలిసిన ఎంపీ బీబీ పాటిల్

నవతెలంగాణ-మద్నూర్

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంగళవారం హైదరాబాద్‌కు రాగా జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిత్‌షాను ఆయన ఘనంగా సన్మానించారు.

అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

• 25 గొర్రెలు మృతి, మరికొన్నింటికి గాయాలు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మహారాష్ట్రకు చెందిన ప్రకా ప్రకాష్ అనే వ్యక్తి తన డీసీఎంలో అర్ధ రాత్రి తన డిసిఎంలో 150 గొర్రెలను తీసుకొని హైదరాబాద్ వెళ్తున్నాడు. మార్గ మధ్యలో కంఠేశ్వర్ బైపాస్ సిగ్నల్ వద్ద రాత్రి ఒంటిగంట సమయంలో ఆర్మూర్ వైపు నుండి షిఫ్ట్ కార్ లో వస్తున్న డ్రైవర్ అతివేగంగా, అతి జాగ్రత్తగా నడిపి డిసిఎంను ఢీకొన్నాడు. డీసీఎం లోని 25 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. మరికొన్ని గొర్రెలకు గాయాలు అయ్యాయి. కారులో ఉన్న వ్యక్తులకు కూడా గాయాలయ్యాయి. ప్రకాష్ దరఖాస్తు ఇవ్వగా నిజామాబాద్ రూరల్ ఎస్సై మహేష్ కారు డ్రైవర్ ఆరేపల్లి అవినాష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ సభకు మహిళ సంఘాలు

నవతెలంగాణ-సదాశివనగర్



సదాశివనగర్ : సభకు వెళ్తున్న మహిళలు

హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో మహిళ సంఘం సమావేశానికి మండలం నుంచి రెండు బస్సుల్లో సుమారు 100 మంది తరలివెళ్లారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాదరి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో సంతోష్ కుమార్, మహిళ సంఘం అధ్యక్షురాలు, ఏఎంసి వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఐకేపి సిబ్బంది ఆసరాజు, మహిళా మండలి సీఏలు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ :రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన మహిళా సదస్సుకు రెంజల్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలు తరలివెళ్లారు. మండల కేంద్రం నుంచి రెండు బస్సుల్లో మహిళలు సదస్సుకు తరలివెళ్లినట్లు ఐకేపీ సిబ్బంది పేర్కొన్నారు. రెంజల్ కమాన్ వద్ద ఐకేపి మండలాధ్యక్షురాలు లక్ష్మి, మాజీ ఎంపిటిసి కవిత జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, ఐకెపి ఏపీఎం చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులు ఇంద్రాదేవి, సాయిబాబాగౌడ్, బి.రవి, సాయన్న, వేణు, రాజు, ఐకెపీ సీసీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేత

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలను మంగళవారం పంపిణీ చేశారు. సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గూండ్ల సాయిలు 24 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలను అందజేశారు. కార్యక్రమంలో డీఎఫ్‌సీఎస్ జిల్లా డైరెక్టర్ జయశ్రీ, స్థానిక గంగపుత్ర సంఘం అధ్యక్షులు భరత్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు చందర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్



మండల కేంద్రమైన రెంజల్ ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డుకు సీసీ డ్రైనేజీ పనులను ప్రారంభించినట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఫీక్ తెలిపారు. మండల పరిషత్ నుంచి రెండు లక్షల రూపాయల నిధులు మంజూరు కావడంతో ఆ నిధులతో సీసీ డ్రైనేజీ పనులను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.